

# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 04 / సంచిక : 10 / మే - 2017 / అసోసియేట్ ఎడిటర్: సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

# చిరస్మరణీయుడు...



చిరుప్రాయంనుండే అన్నింటా చురుకుగా ఉంటూ...
ఎంతో ఎత్తుకు ఎదగాలని కలలు కన్నాడు...
కుటుంబానికి అండగా వుండాలని ఆశపడ్డాడు...
తమ సంస్థలలోని ఉద్యోగుల జీవనాన్ని
మెరుగుపరుస్తూ మరింత ముందుకి
ఆసరా కల్పించే దిశగా అడుగులు వేస్తున్నాడు...
ఇంతలో...
ఎవ్వరూ ఊహించని పరిణామం...!
నయనం చమ్మగిల్లే దృశ్యం... హృదయం భారమయ్యే వార్త...
నిషిత్ సుదూర తీరాలకు చేరారని... గాడ సుషిప్తిలో లీనమయ్యాడని
నిండు నూరేళ్ళు సాగాల్సిన పయనం నిర్జీవంగా మారిందని...
తల్లడిల్లిన కుటుంబ సభ్యులు తీరని వేదనలో ఉద్యోగులు.

తల్లి దండ్రుల మదిలో చిరస్మరణీయుడుగా మిగిలాడు
తనదైన తీపి జ్ఞాపకాలతో చిరుదివ్వెలా వెలుగుతాడు
చిరంజీవియై నిలుస్తాడు...

మే 11 పొంగూరి నారాయణ గారి కుటుంబంలో ఒక చేదు జ్ఞాపకంగా నిలిచిన రోజు. రాజధాని నగరం జూబ్లిహిల్స్ చెక్‌పోస్ట్ ప్రాంతంలోని మాదాపూర్ వెళ్ళు మార్గంలో వెలుతున్న మెర్సిడస్ బెంజ్ వాహనం ప్రమాదవ శాత్తు మెట్రో పిల్లర్‌ను వేగంగా ఢీకొంది. ఆ తాకిడికి కారులో ప్రయాణిస్తున్న రాష్ట్ర మంత్రి నారాయణ గారి కుమారుడు నిషిత్ నారాయణ అతని మిత్రులు రవిచంద్ర తీవ్రగాయాలు కాగా ప్రమాద స్థలంలోనే అశు వులుబాశారు.

**డైరెక్టర్‌గా ప్రముఖ పాత్ర పోషిస్తూ...**

నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అనతికాలంలోనే అనేక సంస్కర ణలు చేపట్టి మరింత పురోభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందిస్తూ అవి అమలయ్యేలా శాఖల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ ఉద్యోగు లలో చైతన్యం నింపేవారని... ఉద్యోగులను, సహచరులను అధికా రికంగా కాకుండా ఆప్యాయంగా పలుకరిస్తూ భాధ్యతగా వ్యవహరిం చేవారని అన్నారు. ఆయన లేని లోటు తీర్చలే నిదని ఆ ఉత్సాహాన్ని కోల్పోయి నట్లుగా వుందని అభిప్రా యపడ్డారు.

**కన్నీటి వీడ్కోలు...**

మెడికల్ కళాశాలలోని మంత్రి నివాసం నుండి బయలుదేరిన నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ నిషిత్ నారాయణ పార్థివ దేహానికి గురువారం నెల్లూరు శివారులలోని పెన్నా తీరంలో దహన సంస్కారా లను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు, దాదాపుగా అందరూ పారిశ్రామికవేత్తలు, సినీప్రముఖులు, ప్రజలు అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించారు.



**ధైర్యం వీడొద్దు...**
**మీరే కుటుంబానికి అండ... సి.యం. చంద్రబాబు**

మనోనిబ్బరం వీడొద్దు ధైర్యంగా వ్యవహరించాలని కోరుతూ విద్యా సంస్థల ద్వారా వేల మంది ఉద్యోగులు జీవనం సాగిస్తున్నారని మనోధైర్యం కోల్పోతే వారంతా ఇబ్బందులు పడతారని గుర్తు చేస్తూ... ఆ దేవుడు మీకు అండగా వుంటారని తెలిపారు. కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరితో సి.ఎం. దంపతులు మాట్లాడి ఓదార్చారు.

**మనోనిబ్బరం పాటించిన నారాయణ...**

అధికారపర్యటనలో భాగంగా లండన్ వెళ్ళిన మంత్రి నారాయణగారికి బుధవారం తెల్లవారుఝామున కుమారుడు సమాచారం అందింది. వెంటనే బయలుదేరి గురువారం తెల్లవారుఝామున నివాసంలోని భౌతిక కాయం వద్దకు చేరుకొని కన్నీటి పరియంతమయ్యారు. బాధను దిగమింగుకుంటూ... సంమయమనం పాటిస్తూ... అంతా దేవుడి దయ... ఎలా జరగాలో అలా జరుగుతున్నది అంటూ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

**గవర్నర్ సంతాపం...**

నారాయణ వైద్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు మరియు గౌరవనీయ రాష్ట్ర మంత్రి వర్యులు పొంగూరు నారాయణ గారి కుమారుడు నిషిత్ మృతిపట్ల రాష్ట్ర గ్రవర్నర్ శ్రీ ఇ.ఎస్.ఎల్. నరసింహన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఫోన్ ద్వారా నారాయణ గారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**కవిత** — **అశ్రు నివాళి**

నిండు పున్నమి వలె పండు వెన్నెల
కురిపిస్తున్న ఒక నెలవంక
మంచితన మెందులో
విధిరాత వింతలో
అనుకోని సంఘటనలలో ఆవిరై
మధుర జ్ఞాపకాలను వదలి
మబ్బుతెరలవైపు మరలి
నిశిరాత్రి నీడలో నింగికెగసిన
యువతేజం నారాయణ విద్యాసంస్థల
డైరెక్టర్ అకాలమరణానికి చింతిస్తూ
అశ్రునయనాలతో శ్రద్ధాంజలి ఘటిస్తూ
మీ నీడన ఒదిగిన

హస్తి మోహన్ రాజు
నారాయణ హాస్పిటల్ పి.ఆర్.ఓ.

2వ పేజీలో... అతివల అభిప్రాయం, నవీన ఉపకరణం
3వ పేజీలో... గర్భకోశ సమస్యలు
4వ పేజీలో... లాప్రోస్కోపిక్ సర్జరీ, రోగులపాలిట వరం
5వ పేజీలో... వెలుగు నింపిన వెన్నెముక సర్జరీ
6వ పేజీలో... వైద్య ఆచార్య, సంక్షిప్త సమాచారం

# వెలుగు నింపిన వెన్నుముక సర్జరీ

శస్త్ర విజయం

## ● విజయవంతంగా పూర్తిచేసిన నారాయణ వైద్యులు

### ● నారాయణ హాస్పిటల్ లోని న్యూరోసర్జరీ విభాగం డాక్టర్ల ఘనత





నెల్లూరు జిల్లా, యల్లాయ పాళెంకు చెందిన ఇందిరమ్మ (44) గత రెండు వారాలుగా తీవ్రమైన మెడనొప్పి, కాళ్లు, చేతుల తిమ్మిర్లతో బాధపడుతూ, చికిత్స నిమిత్తం నారాయణ న్యూరోసర్జరీ విభాగం లోని డాక్టర్లను సంప్రదించారు.

నారాయణ ఆసుపత్రిలోని ప్రముఖ న్యూరోసర్జన్ డా॥ సాయి కిరణ్ ఆమెకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, వెన్నుపూసకు సంబంధించిన క్లిష్టమైన సమస్య (బేసిలార్ ఇన్వాజినేషన్) వలన నరాల మీద ఒత్తిడి కారణంగా మెడనొప్పి, తిమ్మిర్లు వచ్చినట్లు నిర్ధారించి, ఇంట్రా ఆపరేటివ్ న్యూరో ఫిజియాలాజికల్ మానిటర్ సహాయంతో అధునాతన పద్ధతిలో C1-C2స్పేసర్ తో విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥ సాయికిరణ్ మాట్లాడుతూ మెదడుకు సంబంధించిన కీలకమైన రక్తనాళాలు ఈ శస్త్రచికిత్స చేసే వెన్నుపూసకు దగ్గరగా ఉన్నందువలన శస్త్రచికిత్స చాలా క్లిష్టమైనదని, శస్త్రచికిత్సా సమయంలో అధిక రక్తస్రావం జరిగే అవకాశం ఉందని, ఏ చిన్న పొరపాటు జరిగినా కాళ్లు, చేతులు పూర్తిగా చచ్చుబడే అవకాశం ఉందని, గతంలో ఈ శస్త్రచికిత్స నిర్వహించేందుకు సుమారు 8 నుంచి 10 గంటల సమయం పట్టేదని, ఈ అధునాతన పద్ధతి (C1-C2 స్పేసర్, గోయల్ టెక్నిక్) ద్వారా కేవలం 4 గంటలలోనే శస్త్రచికిత్స నిర్వహించామని, ఇంట్రా ఆపరేటివ్ న్యూరో ఫిజియాలాజికల్ మానిటరింగ్ సిస్టమ్ నిరంతర పర్యవేక్షణ లో ఎటువంటి దుష్పరిణామాలు లేకుండా విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించగలిగామని, ఈ క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వ హించడం వెనుక నిష్ణాతులైన మరియు అనుభవ జ్ఞులైన న్యూరో సర్జరీ డాక్టర్ల బృం దం (డా॥ అమిత్ అగర్వాల్, డా॥ విద్యాసాగర్, డా॥ వి.ఎ. కిరణ్‌కుమార్, డా॥ లక్ష్మీనాథ్) మరియు అనస్థీషియా డాక్టర్ల బృందం (డా॥ నరసింహారెడ్డి, డా॥ అనిల్) కృషి ఉందని తెలిపారు.

ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్ సీఈవో డా॥ విజయమోహన్ రెడ్డి లు మాట్లాడుతూ క్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను డా॥ ఎన్‌టీఆర్ ఆరోగ్యసేవా పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా అందించడం జరిగిందని, ఇంత క్లిష్టమైన మెదడు, వెన్నుపూసకు సంబంధించిన ఆపరేషన్లు చాలా ఖర్చుతో కూడుకున్నవని, ఇటువంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించేందుకు అనుభవజ్ఞులైన, న్యూరోసర్జరీ మరియు అనస్థీషియా బృందం ఎంతో కీలకమని, ఈ ప్రాంత ప్రజలకు ఇటువంటి ఖరీదైన శస్త్రచికిత్సలు, అందుకు అవసరమైన అధునాతన వైద్య పరిజ్ఞానం కూడా డా॥ ఎన్‌టీఆర్ ఆరోగ్యసేవా పథకం ద్వారా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఇటువంటి క్లిష్టమైన న్యూరోసర్జరీ శస్త్రచికిత్సలలో విశేషానుభవం ఉన్న డాక్టర్ల బృందాన్ని, అత్యంత ఖరీదైన ఇంట్రా ఆపరేటివ్ న్యూరోఫిజియాలాజికల్ మానిటర్ వంటి అధునాతన వైద్య పరికరాలను న్యూరోసర్జరీ విభాగంలో అందుబాటులో ఉంచామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్, సీఈవో డా॥ విజయ మోహన్ రెడ్డి, న్యూరోసర్జరీ డాక్టర్లు డా॥ సాయి కిరణ్, డా॥ అమిత్ అగర్వాల్, డా॥ విద్యాసాగర్, న్యూరోఫిజియాలజిస్ట్ అన్సారి మరియు ఏజీఎం భాస్కర్ రెడ్డి, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్న - సమాధానం



మూత్రపిండాల జబ్బులు...అవగాహన
kidney diseases....Awareness

ప్రశ్న : కిడ్నీ జబ్బులు ఎవరికి వస్తాయి ?

జవాబు : జన్యువరమైన కిడ్నీ లోపాలున్నవారికి, మధుమేహం, అధిక రక్తపోటు, కిడ్నీలో ఇన్‌ఫెక్షన్లు, ప్రొస్టేట్ గ్రంధి పెరగడం వల్ల, కిడ్నీలు దెబ్బతింటాయి. మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లను నిర్లక్ష్యం చేసే వారికి, కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్న వారికి కిడ్నీలు దెబ్బతినే అవకాశముంది.

ప్రశ్న : కిడ్నీలు పాడయ్యేటప్పుడు ఎటువంటి లక్షణాలు కనిపిస్తాయి ?

జవాబు : కాళ్లవాపులు, మోహం వాచినట్లు ఉండడం, ఆకలి తగ్గడం, వాంతులవడం, నీరసంగా ఉండడం, ఆయాసం రావడం, తక్కువ మూత్రం రావడం, మూత్రంలో రక్తం కనిపించడం వంటి లక్షణాలుంటాయి. 50 శాతం కిడ్నీలు పాడైతేనే ఈ లక్షణాలు కనిపిస్తాయి.

ప్రశ్న : కిడ్నీ వ్యాధులకు చికిత్స ఏమిటి ?

జవాబు : కిడ్నీ వంద శాతం పాడైనప్పుడు కిడ్నీ మార్పిడితో రోగిని రక్షిస్తారు. అయితే ఇది అందరికీ సాధ్యమవదు దీనికి ఖర్చు కూడా ఎక్కువ, దాత అవసరం అవుతారు. మార్పిడికి ప్రత్యామ్నాయం డయాలసిస్ (రక్తాన్ని శుద్ధి చేసే ప్రక్రియ) ఇది రెండు రకాలు, ఒకటి హీమో డయాలసిస్, రెండోవది పెరిటోనియల్ డయాలసిస్.

ప్రశ్న : హీమో డయాలసిస్, పెరిటోనియల్ డయాలసిస్‌లు అంటే ఏమిటి?

జవాబు : హీమో డయాలసిస్: ఇది యంత్రం ద్వారా రక్తాన్ని శుద్ధి చేసే ప్రక్రియ. కృత్రిమ కిడ్నీ ద్వారా యంత్రం సహాయంతో రక్తాన్ని శుద్ధిచేస్తారు. దీనికోసం వారానికి మూడుసార్లు రోజువిడిచి రోజు డయాలసిస్ కేంద్రానికి వెళ్లాలి. సుమారు నాలుగు నుండి ఐదు గంటలు సమయం కేటాయించాలి.

పెరిటోనియల్ డయాలసిస్ : ఇది ఇంట్లో చేసుకునే డయాలసిస్. దీన్నే 'కంటిన్యూయస్ అంబులేటరి పెరిటోనియల్ డయాలసిస్' అని అంటారు. డయాలసిస్ ఒక ఆసరా. అంతేకాని పూర్తి ప్రత్యామ్నాయం కాదు. అయినా కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఇంట్లో డయాలసిస్ చాలా ఉపయోగకరం. ఆహారంతో, తాగే నీటి పరిమాణంలో ఎటువంటి మార్పులు ఉండవు. పెరిటోనియల్ డయాలసిస్ ఇంట్లోనే కాకుండా ఎక్కడైనా చేసుకోవచ్చు.

ప్రశ్న : కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?

జవాబు : ఎక్కువ నీళ్లు తాగాలి, రోజుకు తప్పనిసరిగా రెండు నుండి రెండున్నర లీటర్ల మూత్రాన్ని విసర్జించాలి. కాబట్టి శరీర కణాల నిర్వహణకు పోను ఆ మోతాదులో మూత్ర విసర్జన జరగాలంటే కనీసం 3 నుండి 4 లీటర్ల నీళ్లు తాగాలి, ప్రోటీన్, నైట్రోజన్, సోడియం ఉన్న పదార్థాలు తగ్గించాలి, ఆక్సిలేట్ ఎక్కువగా ఉండే గింజలు, సోయాబీన్స్, పాలకూర, చాక్లెట్లు వంటి వాటిని మినహాయించాలి, కాల్షియం సప్లిమెంట్లు కూడా తగిన మోతాదులో ఉండేలా చేసుకోవాలి. అలాగే కాల్షియం సిట్రేట్‌కు కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా నివారించే లక్షణం ఉంది. కాబట్టి వైద్యుని పర్యవేక్షణలో ఆహార నియమాలను అనుసరిస్తే మంచిది. అరటి, నిమ్మ, క్యారట్, కాకరకాయ, పైనాపిల్, కొబ్బరినీళ్లు, బార్లి, ఉలవలు మేలు చేస్తాయి. ఆల్కాహాల్ తీసుకోవడం వల్ల మూత్రం ఎక్కువగా వస్తుంది. దాంతో దేహంలో నీటి శాతం తగ్గి డీహైడ్రేషన్ కలుగుతుంది, క్రమేణా మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశం ఎక్కువ.



డా॥ కె. ప్రవీణ్ కుమార్
నెఫ్రాలజిస్ట్
మూత్రపిండ వ్యాధుల చికిత్స విభాగం
నారాయణ హాస్పిటల్



డా॥ వరప్రసాద రావు
నెఫ్రాలజిస్ట్
మూత్రపిండ వ్యాధుల చికిత్స విభాగం
నారాయణ హాస్పిటల్



## స్పెషలిస్ట్ డాక్టర్ల కేరాఫ్ అడ్రస్ !

అన్నిరకాల వైద్య పరీక్షలకు వన్ & ఓన్లీ డెస్టినేషన్ !!

ఇప్పుడు నెల్లూరు పొగతోటలో...

7288889696

## నారాయణ స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్

- అన్ని స్పెషాలిటీ మరియు సూపర్ స్పెషాలిటీ విభాగాలలో అగ్రశ్రేణి డాక్టర్లచే వైద్యసేవలు
- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దబడిన ల్యాబొరేటరీ
- ఇంటివద్దకే నర్సింగ్ కేర్, శాంపిల్ కలెక్షన్ మరియు మెడిసిన్ డెలివరీ
- అన్ని వేళలా అందుబాటులో ఎమర్జెన్సీ కేర్
- 24 గంటలు ఫార్మసీ సేవలు
- ప్రివెంటివ్ హెల్త్‌కేర్ చెకప్ ప్యాకేజెస్

**Day Clinics (9 am to 6 pm)**






**నారాయణ** స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్

16-2-227, గాంధీనగర్, పండే మార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు.

ఫోన్: 0861-2358999, 2358912, 7288889689

## వైద్య ఆచార్య



| | | |
|---|---|---|
| పేరు | : | డా॥ అజయ్ రెజినాల్డ్ |
| స్వస్థలం | : | మదనపల్లి |
| బి.డి.ఎస్ | : | రాజాస్ డెంటల్ కాలేజి (1996) డా॥ ఎంజీఆర్. మెడికల్ యూనివర్శిటీ, చెన్నై |
| ఎం.డి.ఎస్ | : | మీనాక్షి అమ్మాళ్ డెంటల్ కాలేజి (2002), డా॥ ఎంజీఆర్. మెడికల్ యూనివర్శిటీ, చెన్నై |
| అవార్డులు | : | పీజీ లో ఉత్తమ పత్ర సమర్పణకు |
| పత్యేకతలు | : | బేసిక్ సైన్సెస్ మరియు డయోగ్నస్టిక్ రీసెర్చ్ |
| అనుభవం | : | కోఆర్డినేటర్ గా 10 సం॥ మరియు పీజీ టీచర్‌గా మొత్తం 15 సం॥ నారాయణ డెంటల్ కాలేజిలో |
| ప్రస్తుతం | : | ప్రిన్సిపల్, నారాయణ డెంటల్ కాలేజి |
| ప్రసంగం | : | పలు జాతీయ, అంతర్జాతీయ సమావేశాల్లో |
| సభ్యత్వం | : | ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఓరల్ & మాక్సిల్లో ఫేషియల్ పెతాలజి, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ |



ఎంతో మంది నవమాసాల తల్లులు...
అప్పుడే గర్భం దాల్చిన అమ్మలు...
మొదటసారి తల్లి అయిన అమ్మాయిలు...
ఆరోగ్యవంతమైన బోసినవ్వులు పూయిస్తు చిన్నారులు...

అందరి ఇంటి ఆనందాలమూట,
అందరినోట ఒకే మాట...

## నారాయణ మాతృసేవా పథకం

అమ్మతనానికి కమ్మనైన పథకం

పూర్తి వివరములకు సంప్రదించండి Cell : 9490166055

## నారాయణ వైద్యశాలలోని విభాగాలు

ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

NAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్



పడకలు : 1,440　　ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200　　అపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

NABL వారి ప్రమాణాలు పాటిస్తూ వారి ఆమోదం పొందిన లాబొరేటరీలు

దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

### స్పెషాలిటీ విభాగాలు

- సాధారణ వ్యాధులు
- శస్త్ర చికిత్సలు
- కీళ్ళు, ఎముకల చికిత్స
- అత్యవసర చికిత్స
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధులు
- చిన్నపిల్లల వ్యాధులు
- కంటి వ్యాధులు
- శ్వాసకోశవ్యాధులు
- చెవి, ముక్కు, గొంతు వ్యాధులు
- చర్మవ్యాధులు
- మానసిక వ్యాధులు
- దంత వ్యాధులు
- రేడియాలజి
- అనస్థీషియా

### సూపర్ స్పెషాలిటీ విభాగాలు

- గుండె సంబంధిత వ్యాధులు
- గుండె శస్త్రచికిత్సలు
- మెదడు నరాల చికిత్సలు
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు
- కిడ్నీ వ్యాధులు
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స
- ఎండో క్రైనాలజి
- ఉదరకోశ వ్యాధులు
- ఉదరకోశ శస్త్రచికిత్సలు
- ప్లాస్టిక్ సర్జరి
- నియోనెటాలజి

సంప్రదించవలసిన అధికారులు

డా॥ జి. సుబ్రహ్మణ్యం (డైరెక్టర్)
డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)
డా॥ విజయమోహన్ రెడ్డి చెన్నా రెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)
డా॥ శ్రీరామ్ సతీష్ (ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ డి. రామ్మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
సి.హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)